పట్టు వస్త్రాలు, పూజా సామగ్రి తెస్తున్న కోలేటి దామోదర్‌గుప్తా, శ్రీనివాస్‌గుప్తా

నాగలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

- చెట్టుకింది శివయ్యకు ఘనంగా పూజలు
- హాజరైన రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా

పెద్దపల్లిరూరల్, మే 30: మండలంలోని రాగినేడులో నాగలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రాగినేడులో చెట్టుకింద వెలిసిన స్వయంభూ శివలింగం చెట్టుకింది శివయ్యకు అప్పటి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, గ్రామస్తులు, దాతలు,ప్రభుత్వ సహకారంతో నాగలింగేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించిన విషయం తెలిసిందే. ఆలయ పునఃప్రతిష్ట జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు దత్తత తీసుకున్నారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భీమశంకర స్వామిజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు పూజలు సాయంత్రం 5గంటల వరకు నిరాటంకంగా సాగాయి. కార్యక్రమంలో దామోదర్‌గుప్తాతో పాటు కోలేటి శ్రీనివాస్‌గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు, స్థల దాతలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న భక్తులు

బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని, మే 30: బీఆర్ఎస్ సర్కారు హయాంలో మంథనికి మంజూరైన వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య డిమాండ్ చేశారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం వారు మాట్లాడారు. కూచిరాజ్‌పల్లి, గంగాపురి, పుట్టపాక, శ్రీరాంనగర్‌లోని రైతులు, ప్రజల సౌకర్యార్థం జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కూచిరాజ్‌పల్లి వద్ద బొక్కలవాగుపై వంతెన నిర్మాణానికి రూ. 6 కోట్ల మంజూరు చేయించారని తెలిపారు. అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో శంకుస్థాపన కూడా చేశారని తెలిపారు.వెంటనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభం కాలేదన్నారు. కోడ్ ముగిసిన తరువాత కూడా అధికారులు పనులు ప్రారంభించలేదన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కోడ్ ముగిసిన తరువాత అయినా పనులను ప్రారంభించాలన్నారు. వంతెన మంజూరు కావడంతో బోయినిపేట, కూచీరాజ్‌పల్లి, పుట్టపాక, శ్రీరాంనగర్, గంగాపురి గ్రామాల రైతులు ఎంతో సంతోషపడ్డారని తెలిపారు. కానీ పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో ఆవేదన చెందతున్నారన్నారు. మంజూరైన ఈ వంతెన పని వెనక్కి పోతుందనే భయాందోళన గురవుతున్నారన్నారు. రైతులు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మంత్రి శ్రీధర్‌బాబు కోడ్ ముగిసిన తరువాత వంతెన నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి కుమార్, మాచిడి రాజుగౌడ్, గొబ్బూరి వంశీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పుస్తకాలు అందించాలి

- మండల పాయింట్లకు వెంటనే తరలించాలి
- జిల్లాకు 2.40లక్షల పాఠ్యపుస్తకాలు..
- మరో వారంలోగా విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ
- కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

పెద్దపల్లి రూరల్ : పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లిరూరల్, మే 30: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. పాఠశాలలు ప్రారంభం నాటికే పాఠ్యపుస్తకాలు మండల పాయింట్లకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ మండలాలకు పంపించాల్సిన పాఠ్యపుస్తకాలను అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంబంధిత అధికారులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలోని పాఠశాలలకు 2.40 లక్షల పాఠ్యపుస్తకాలు వచ్చాయని తెలిపారు. వాటిని ఆయా పాఠశాలలకు పంపించి పంపిణీ చేస్తామని వెల్లడించారు. అలాగే స్వశక్తి మహిళా సంఘాల మహిళలతో విద్యార్థులకు ఏక రూప దుస్తులను సిద్ధం చేయిస్తున్నామని తెలిపారు. 60 వేల మందికి ఏక రూపదుస్తులను మరో వారంలోగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, డీఈవో మాధవి, డీఆర్డీవో రవీందర్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్, ఎంఈవో సురేందర్ కుమార్, హెచ్ఎం పురుషోత్తం, రామేశ్వర్, ఏపీఎం దివ్య, సీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు కృషి చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, మే 30 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ అనంతరం స్వశక్తి మహిళా సంఘాల ఉపాధి కల్పనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. రామగిరి మండలం సుందిళ్లలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటించారు. పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని పిల్లలను ప్రశ్నించారు. చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం స్వశక్తి మహిళా సంఘాలు స్కూల్ యూనిఫాం కుట్టే సెంటర్‌ను సందర్శించారు. మహిళలతో కలిసి ఏకరూప దుస్తులు కుట్టారు. ప్రస్తుతం సుందిళ్ల గ్రామంలో స్వశక్తి సంఘాలకు 1728 మంది విద్యార్థులకు రెండు జతల చొప్పున యూనిఫాంలు కుట్టే ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. మొదటి జత కుట్టడం పూర్తయ్యిందని, ప్రస్తుతం రెండో జత కుడుతున్నట్లు అధికారులు వివరించారు. ప్రభుత్వం తరపున వచ్చే ప్రతి ఆర్డర్ స్వశక్తి మహిళా సంఘాలకే అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రైవేట్ రంగంలో గల అవకాశాలను సైతం మహిళా సంఘాలు అన్వేషించాలని సూచించారు. ఆ అనంతరం మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, డీఈవో డీ మాధవి, డీఆర్డీవో రవీందర్, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పీఎం షేక్, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో విత్తనాలు

రామగిరి, మే 30: రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. సుందిళ్ల గ్రామంలోని జిల్లా కోపరేటివ్ మార్కెట్ సొసైటీ ఎరువులు, పురుగు మందులు విత్తనాల దుకాణాన్ని గురువారం తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లాలో టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వానకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉన్నామని చెప్పారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని, ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. డీలర్ నుంచి రశీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పత్తి పంట సాగయ్యే 57వేల ఎకరాలకు అవసరమైన 1,65,000 ప్యాకెట్ల విత్తనాలకుగాను ఇప్పటివరకు 71వేల పత్తి ప్యాకెట్లు నిల్వ ఉంచినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా జనుము, జీలుగ విత్తనాలను 60 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. జీలుగ విత్తనాలు జిల్లాకు 2717.5 క్వింటాళ్లు, జనుము 599.2 క్వింటాళ్లు సరఫరా అయ్యాయని, జీలుగ క్వింటాలుకు రాయితీతో రైతు రూ.3720 చెల్లించాల్సి ఉంటుందన్నారు. జీలుగ 30 కిలోల బస్తాకు రాయితీపై రూ.1116లకు ఇస్తున్నట్లు తెలిపారు. జనుము క్వింటాలుకు రాయితీపై రూ.3620లకు అందజేస్తున్నట్లు తెలిపారు. జనుము 40 కిలోల రాయితీతోరూ.1448లకు ఇస్తున్నట్ల వివరించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, ఏడీఏ ఆదిరెడ్డి ఉన్నారు.

నంది మేడారం విండోలో పచ్చిరొట్ట విత్తనాల కొరత

ధర్మారం,మే30: నంది మేడారం సింగిల్ విండోలో సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాల కొరత ఏర్పడింది.విత్తనాలు నిల్వలేక పోవడంతో రైతులు గోదాం వద్దకు వచ్చి నిరాశతో వెను దిరుగుతున్నారు. కాగా తాము విత్తనాలకు ఆర్డర్ పంపినా రావడం లేదని వ్యవసాయ శాఖ అధికారి చెబుతున్నారు. నంది మేడారం విండో పరిధిలో 23 పంచాయతీలు ఉన్నా యి. కాగా మొదటి విడతలో నంది మేడారం సింగిల్ విండోకు వ్యవసాయ శాఖ అధికారులు ఈనెల 22న జీలుగ 166 విత్తన సంచులు,జనుము 125 విత్తన సంచులు పంపించగా అదే రోజు ధర్మారం సింగిల్ విండో గోదాంలో ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి రైతులకు పంపిణీ చేసి ప్రారంభించారు.ఈ విత్తనాలు కేవలం 4 రోజుల్లోనే వాటిని రైతులకు విక్రయించటంతో స్టాక్ అయి పోయింది. ఎస్ఎంఎస్ పూర్ణిమను వివరణ కోరగా పచ్చిరొట్ట విత్తనాల కోసం మూడు రోజుల క్రితం ఆర్డర్ పంపించామని తెలిపారు. రెండో విడతలో విత్తనాలు వస్తాయని ఆమె వివరించారు.

చీటింగ్ కేసులో ముగ్గురి అరెస్ట్

- 9 తులాల బంగారం, రూ. 83వేల నగదు స్వాధీనం

ఫర్టిలైజర్‌సిటీ, మే 30: చీటింగ్ కేసులో పోలీసులు భార్యభర్తలు, వారి కూతురును అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి 9 తులాల బంగారు ఆభరాణాలు, రూ. 83 వేల నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, బ్లాంక్ చెక్కు స్వాధీనం చేసుకున్నారు. ఖని ఏసీపీ గురువారం నిందితులను మీడియాకు చూపి వివరాలు వెల్లడించారు. గోదావరిఖని లోని సూర్యానగర్‌కు చెందిన ఫిర్యాదుదారు శ్రీరాంపూర్‌లో పనిచేసే సమయంలో భవానీ, రాయల శ్రీలతతో పరిచయం ఏర్పడ్డది. ఈ క్రమంలో రాయల శ్రీలత భర్త వెంకటేశ్, భవానీ తరుచూ ఫిర్యాదుదారు ఇంటికి వస్తుండేవారు. ఈ క్రమంలో ఈ నెల 24న ఫిర్యాదు దారు ఒంటరిగా ఉండడాన్ని చూసి కత్తితో బెదిరించి నాలుగు సెల్‌ఫోన్లు, 9 తులాల బంగారు అభరణాలు, ఫోన్‌పే ద్వారా 1.90లక్షలు పంపించుకొని రూ. 20లక్షల ఖాళీ చెక్కుపై సంతకం తీసుకోని పారిపోయారు. ఈ క్రమంలో నేరస్తులు బంగారం, సెల్‌ఫోన్‌లను అమ్మడానికి ప్రయత్నిస్తుండగా గురువారం పోలీసులు పట్టుకున్నారు. రాయల వెంకటేశ్వర్లు, శ్రీలత పై ఖమ్మం జిల్లా హవేలీ మండలంలో బొమ్మ తుపాకి పెట్టి బెదిరించి డబ్బులు వసూలు, భూమి వివాదంలోని కేసుల్లో నిందితులుగా ఉన్నారని ఏసీపీ తెలిపారు. నిందితులను ఎంతో చాకచక్యంగా పట్టుకున్న గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఏ ఇంద్రసేనరెడ్డి, ఆదనపు సీఐ బీ రవీందర్ ఎస్ఐ సుగుణాకర్, క్రైమ్ టీమ్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

కొలనూర్‌లో డీపీవో పర్యటన

ఓదెల, మే 30: కొలనూర్‌లో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత గురువారం పర్యటించారు. ఇక్కడి శ్మశానవాటిక, క్రీడా ప్రాంగణం, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. గ్రామంలో ఎక్కడా చెత్తా, చెదారం రోడ్లపై లేకుండా చూడాలని సూచించారు. తాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని పరిస్థితులను కార్యదర్శి మహేందర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీవో భాస్కర్, జీపీ సిబ్బంది ఉన్నారు.

ఉజ్వల భవిష్యత్ నిర్మించుకోవాలి

జూలపల్లి, మే 30 : విద్యార్థులు, యువత ఉజ్వల భవిష్యత్ నిర్మించుకునే దిశగా ముందుకు సాగాలని ఏఎస్ఐ శ్రీనివాస రావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం ఎస్ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, దురలవాట్ల నిర్మూలనపై ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరాలకు పాల్పడి జీవితాన్ని నిర్వీర్యం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాకు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ఇష్టపడి, కష్టపడి చదివి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఇక్కడ హెడ్‌కానిస్టేబుల్ శ్రవన్ కుమార్‌రాజు, కానిస్టేబుళ్లు సతీశ్, మరియ పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

కాల్వశ్రీరాంపూర్, మే 30: మండలంలోని ఇద్లాపూర్‌లో గురువారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జాహెద్‌పాషా మాట్లాడుతూ దళితులను చిన్నచూపు చూడకుండా, అందరు కలిసిమెలిసి ఉండాలని, కుల వివక్ష చూపించరాదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంమోహనాచారి, ఎంపీవోగోవర్ధన్, గిర్దావర్ ఉదయశ్రీ, గ్రామస్థులు , దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

ఎలిగేడు, మే 30: సుల్తాన్‌పూర్‌లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. సమాజంలో ప్రతి ఒక్కొ కుల మత భేదాలు వీడి కలిసిమెలిసి ఉండాలని తహసీల్దార్ జే స్వర్ణ సూచించారు.కార్యక్రమంలో గ్రామస్తులు, ఆర్ఐ శైలజ తదితరులు పాల్గొన్నారు.

చిన్నకల్వలలో హనుమజ్జయంతి వేడుకలు

కల్యాణోత్సవం జరిపిస్తున్న అర్చకులు

సుల్తానాబాద్ రూరల్, మే 30: చిన్నకల్వలలో ఈ నెల 28 నుంచి నిర్వహిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం శ్రీ సీతా రామాంజనేయ స్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో వంగపల్లి ఆనసూయాదేవి–సుగుణాకర్‌రావు దంపతులు, ఇనుగంటి దమయంతి– లక్ష్మీమనోహర్‌రావు దంపతులు, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజలు చేశారు.

మద్యానికి బానిసై ఒకరి మృతి

జ్యోతినగర్(రామగుండం), మే30: రామగుండం అంబేద్కర్ నగర్‌కు చెందిన సయ్యద్ సద్దాం పాషా(37) మద్యం తాగి చెందాడని రైల్వే పోలీసు హెడ్ కానిస్టేబుల్ జీ తిరుపతి తెలిపారు. సద్దాం పాషా బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. రామగుండం పై ఓవర్ కింద రైలుపట్టాల పక్కన ఉన్న సిమెంట్ స్లీపర్లపై పడుకొని మృతి చెందాడు. మద్యానికి బానిసై మృతి చెందినట్లు సోదరుడు సాబీర్ పాష ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసునమోదు చేశారు.

మంథనిలో కాంగ్రెస్ అరాచక పాలన

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

రామగిరి, మే 30 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మంథని నియోజకవర్గంలో అరాచక పాలనను సాస్తున్నదని, ఇందులో భాగంగానే నాగెపల్లిలో అకారణంగా ఇండ్లు కూల్చారని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆరోపించారు. మండలంలోని నాగెపల్లిలో రోడ్డు విస్తరణ పేరిట గ్రామంలో కూల్చివేసిన పేదల ఇండ్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల ఇండ్లను కూల్చివేయడం అన్యాయని అన్నారు. మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్‌బాబు తమ్ముడి కోసం ఆరాచకాలు, అక్రమాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక,మట్టి మాఫియాతో తమ్ముడి కలెక్షన్ల కోసం అన్న చేయిస్తున్న ఆగడాలే ఈ ఇండ్ల కూల్చివేత కార్యక్రమమని ఆరోపించారు. మంథని ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ, కాపురబోయిన భాస్కర్, కొండవేన సుధాకర్, ప్రభాకర్, గద్దల శంకర్, అల్లం తిరుపతి పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌డీ మిషన్ టైర్ కిందపడి ఆపరేటర్ మృతి

ప్రతాప్(ఫైల్)

గోదావరిఖని, మే 30: ఎల్‌హెచ్‌డీ(లోడ్ హాల్ డంప్) మిషన్ కిందపడి ఆపరేటర్ ఇజ్జగిరి ప్రతాప్ దుర్మరణం చెందాడు. సింగ రేణి ఆర్జీ–1 జీడీకే 11ఏ గనిలో బుధవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో మరణించాడు. స్థానిక కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతాప్ రాత్రి షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో మూడో సీమ్ నుంచి నాల్గో సీమ్‌కు టన్నెల్ పనులు చేపడుతుండగా ప్రమాదవశాత్తు ఎల్ హెచ్‌డీ యంత్రం టైర్ కిందపడిపోయాడు. దీంతో యంత్రం టైరు శరీరంలోని పొట్టభాగం పైనుంచి వెళ్లడంతో మృతి చెందాడు. ఈ ఘటనపై గని కార్మిక సంఘాల నాయకులు సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఆపరేటర్ మరణించాడని ఆరోపించారు. ఘటనాస్థలాన్ని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పరిశీలించారు. మృతదేహాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎల్‌హెచ్‌డీ యంత్రంకు బ్రేక్‌లు పనిచేయకపోవడం, పై కప్పు లేకపోవడం వలన ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రతాప్ మృతికి కారకులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రమాద ఘటనపై విచారణ జరిపిస్తాం : సీఎండీ బలరాం నాయక్

ఆర్జీ–1 పరిధిలోని జీడీకే11 గనిలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఇజ్జగిరి ప్రతాప్ మృతిపై పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని సింగరేణి సీఎండీ బలరాం నాయక్ హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి అన్ని రకాల బెనిఫిట్స్‌తో పాటు న్యాయం చేసేందుకు కృషిచేస్తాన్నారు. సింగరేణి ఏరియా దవాఖానలో మృతదేహాన్ని పరిశీలించారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KARIMNAGAR

ARB No. 22 of 2023

Between:-

M/s. Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant

AND

V. Srinivas & Others ...Opponents

NOTICE

To,

O-5 BANDARI KRANTHI KUMAR, S/o. UPPALAIAH, H.No. 6-1-83/134, Prashanthi Nagar, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **24-06-2024** for your appearance. On that day you have to appear in person at 10-30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT : KARIMNAGAR

ARB No. 82 of 2023

Between:-

M/s. Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant

AND

B. Srinivas & Others ...Opponents

NOTICE

To,

O-3 CHINTAM RAVI, S/o. CH. BHOOMAIAH, H.No. 17-6-22/1/B, Addaguntapalli, Godavarikhani, Dist: Peddapalli.

O-6 GADAPA SRINIVAS, S/o. LINGAIAH, Qr.No. D-689, Gandhi Nagar, Godavarikhani, Dist: Peddapalli.

O-7 ADEPU MAHESH KUMAR, S/o. SWAMY, H.No. 4-22/D/C, Vill: Jayyaram, Mdl: Palakurthy, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **24-06-2024** for your appearance. On that day you have to appear in person at 10-30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR KARIMNAGAR.**

ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సమావేశాలు

గోదావరిఖని, మే 30: ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సమావేశాలు గోదావరిఖనిలో రెండు రోజులు నిర్వహించనున్నట్లు యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి గురువారం ప్రకటనలో తెలిపారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్యతోపాటు ఉప ప్రధాన కార్యదర్శులు, సెంట్రల్ ఆఫీసు బేరర్స్, కౌన్సిల్ సభ్యులు పాల్గొని సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కారం కోసం భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందిస్తారని తెలిపారు.

విత్తన కొనుగోళ్లపై అవగాహన

జూలపల్లి, మే 30: జూలపల్లిలోని కురుమపల్లెలో గురువారం విత్తన కొనుగోళ్లపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడారు. వానకాలం సాగు చేసే పంటలకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసే సమయంలో రైతులు డీలర్ల నుంచి రశీదులు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ అనుమతి ఉన్న షాపుల్లో కొనుగోలు చేయాలని సూచించారు. బస్తాలు, రశీదులపై ముద్రలు, తేదీలు, తేమశాతం తప్పకుండా పరిశీలించాలన్నారు. పంటలు చేతికి వచ్చే చివరి దశ దాకా రశీదులు భద్రంగా ఉంచుకోవాలని వివరించారు. డీలర్లు పూర్తి వివరాల నమోదు చేసుకోవాలని, ధరల పట్టికలు, నిల్వలు కచ్చితంగా రికార్డు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు, మందులు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పనుల పరిశీలన

జూలపల్లి, మే 30 :అబ్బాపూర్, వడ్కాపూర్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపీడీవో పద్మజ గురువారం తనిఖీ చేశారు. పనుల్లో వేగం పెంచి జూన్ 3 లోగా పూర్తి చేయించాలని సూచించారు. అలాగే బృహత్ పల్లె ప్రకృతి వనం, నర్సరీని పరిశీలించారు. ఎండల తీవ్రత దృష్ట్యా గురికాకుండా ఎప్పటికప్పుడూ మొక్కలకు నీరు పట్టాలని పేర్కొన్నారు. ఇక్కడ ఏపీవో సదానందం, పంచాయతీ కార్యదర్శులు రవీందర్, మౌనిక పాల్గొన్నారు.

ధరణి సమస్యలను పరిష్కరిస్తాం

కమాన్‌పూర్, మే 30: ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథని ఆర్డీవో హనుమా నాయక్ అన్నారు. గురువారం కమాన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం ధరణిపై సమీక్ష జరిపారు. మండలంలో 36 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వం ధరణిలో చేసిన మార్పుల్లో భాగంగా ఆర్డీవో అనుసంధానం చేసిన వివిధ మాడ్యూళ్ల దరఖాస్తులను పరిశీలించారు. కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఎప్పటికప్పుడు జారీ చేయాలని, అక్రమ మైనింగ్‌పై నిఘా పెట్టాలని సూచించారు. తహసీల్దార్ ఆరిఫొద్దీన్, డీటీ కోటేశ్వరరావు, సహాయకులు మహేశ్, గిర్దావర్లు రవీందర్, మల్కారెడ్డి తదితరులున్నారు.

తబితా ఆశ్రమంలో అన్నదానం

మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణులు, చిన్నారులు

జ్యోతినగర్(రామగుండం), మే 30: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినం సందర్భంగా రామగుండంలోని తబితా ఆశ్రమంలో కాంగ్రెస్ నాయడుకు అలకల సతీశ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేసిన అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. చిన్నారులకు అన్నదానం చేశారు. ఇక్కడ నాయకులు తువ్వ సతీశ్ యాదవ్, బూర్ల నారాయణ, తదితరులు ఉన్నారు.

ఊర చెరువు నుంచి మట్టి తరలింపు

- అధికారుల రాకతో అక్రమార్కులు పరార్

మట్టిని తరలిస్తున్న వాహనాలు

ముత్తారం, మే 30: మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని ఊర చెరువు నుంచి కొన్ని రోజులుగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. దీనిపై గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించడంతో ఏఈ అక్కడకి తన సిబ్బందితో కలిసి చేరుకున్నారు. అధికారులు వస్తున్నారన్న సమాచారం ముందుగానే తెలుసుకున్న అక్రమార్కులు జేసీబీ, ట్రాక్టర్లతో అక్కడి నుంచి పరారయ్యారు.

పాఠశాలలో పచ్చదనం కనిపించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లిరూరల్, మే 30: పాఠశాల ఆవరణలో పచ్చదనం కనిపించాలని అదనపుల కలెక్టర్ అరుణశ్రీ ఉపాధ్యాయులకు సూచించారు. అప్పన్నపేట జిల్లా పరిషత్